- 89 స్థానాలకు రేపు రెండో విడత పోలింగ్
- రాయ్‌బరేలీ నుంచి వరుణ్ గాంధీ పోటీ?
- 25 వేల కోట్ల స్కాంలో సునేత్రపవార్‌కు క్లీన్‌చీట్
- అండర్‌వేర్ల దహనంతో కాంగ్రెస్‌పై నిరసన
- నా అంత్యక్రియలకైనా రండి: మల్లికార్జున ఖర్గే

..లోపలి పేజీల్లో



# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA




**జేఈఈ మెయిన్‌లో మన విద్యార్థుల సత్తా**

దేశవ్యాప్తంగా 56 మందికి 100 పర్సంటైల్

వీరిలో 15 మంది తెలంగాణ విద్యార్థులే


› 11


గురువారం THURSDAY 25.4.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 321 ‖ వెల (Price) రూ.6.50 | పాడ్యమి

గురువారం, సూర్యోదయం: 5-53, సూర్యాస్తమయం: 6-35. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం కృష్ణ పక్షం తిథి: పాడ్యమి ఉదయం 6-46 వరకు, తదుపరి విదియ. నక్షత్రం: విశాఖ రాత్రి 2-23 వరకు. వర్జ్యం: ఉదయం 6-41 నుంచి ఉదయం 8-24 వరకు. రాహుకాలం: పగలు 1-48 నుంచి పగలు 3-22 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-06 నుంచి ఉదయం 10-57 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-10 నుంచి సాయంత్రం 4-00 వరకు. అమృతకాలం: సాయంత్రం 4-57 నుంచి సాయంత్రం 6-40 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

# రహదారి

## తెలంగాణ శత్రువు కాంగ్రెస్

**నాడు ఆంధ్రలో కలిపి గోసపెట్టింది.. ఇప్పుడు అడ్డగోలు హామీలతో గద్దెనెక్కింది**

**సాగర్‌ను కేంద్రానికి అప్పగించిన దద్దమ్మలు.. రైతుబంధు అడిగితే చెప్పుతో కొడ్తనంటరా?**

**టెయిల్‌పాండ్ నీటిని ఏపీ ఎత్తుకెళ్తే నీళ్ల మంత్రి ఉత్తమ్‌కుమార్ యాడ పండుకున్నడు?**

**కరెంటు, నీళ్లు ఎందుకొస్తలేవు?.. తులం బంగారం కాదు, ఇనుము కూడా ఇయ్యరు**

**జైళ్లకు కేసీఆర్ భయపడతడా?.. భయపడితే తెలంగాణ రాష్ట్రం సిద్ధించేదా?**

**బీఆర్ఎస్ గెలిస్తేనే పథకాల అమలు.. మిర్యాలగూడ, సూర్యాపేట రోడ్ షోలలో కేసీఆర్**



మిర్యాలగూడలో బుధవారం బీఆర్ఎస్ నిర్వహించిన రోడ్‌షోకు హాజరైన అశేష జనవాహిని; అభివాదం చేస్తున్న పార్టీ అధినేత కేసీఆర్, నల్లగొండ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

# రణభేరి

## దాని మెడలువంచి దారికితెస్త

నన్ను తిడితే ఫర్వాలేదు. నా ప్రజలు బాధపడితే నా ప్రాణం పోయినా సరే వాళ్లను వదిలిపెట్టను. చచ్చిపోయినా ఫర్వాలేదు. నా తెలంగాణ బిడ్డలకు, ప్రజలకు, నా కండ్ల ముందే మీరు ఘోరాలు చేస్తమంటే చూసుకుంట కూర్చుండే ప్రశ్నేలేదు. ఎంతవరకైనా తెగిస్తా. న్యాయం జరగాలంటే ప్రజల పక్షాన కొట్లాడే పంచాయితీ పెద్ద కావాలి. ఆ పంచాయితీ పెద్ద కేసీఆరే. మళ్లీ మన రాజ్యమే వస్తుంది, ఎవరూ ఆపలేరు. అందులో ఎటువంటి అనుమానం లేదు. మనం కలలుగన్న బంగారు తెలంగాణ అయ్యేవరకు అద్భుతంగా పోరాడుతూ ముందుకు సాగాలి. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు బలమిస్తే అది తెలంగాణ ప్రజల బలమవుతుంది. అప్పుడు ఈ ప్రభుత్వం మెడలు వంచగలుగుతాం.

**-రోడ్ షోలలో కేసీఆర్**

(వివరాలు 2,3,4 పేజీల్లో..)



## రేవంత్‌రెడ్డీ.. తీరు మార్చుకో

**లేదంటే కాంగ్రెస్ మనుగడ కష్టం**

**సమన్వయంలో సీఎం విఫలం**

**అధిష్ఠానం పట్టించుకోకుంటే కొత్త రాజకీయ పార్టీ పెడతా**

**హెచ్చరించిన మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ**

**కంటోన్మెంట్, మల్కాజిగిరి అభ్యర్థిగా నామినేషన్**

› 7

# ప్రమాణం చేద్దాం రా



రేపు పదింటికి ఇద్దరం గన్‌పార్క్‌కు పోదాం

అమరవీరుల స్తూపం సాక్షిగా ఒట్టేసుకుందాం

ఆగస్టు 15లోగా హామీలు అమలు చెయ్యకుంటే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తవా?

అమలైతే నేను ఎమ్మెల్యే పదవి వదులుకుంటా

తర్వాత వచ్చే ఉప ఎన్నికల్లోనూ పోటీ చెయ్యను

సీఎం రేవంత్‌రెడ్డికి సూటిగా హరీశ్‌రావు సవాల్

ఖమ్మం, ఏప్రిల్ 24 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/సంగారెడ్డి ఏప్రిల్ (నమస్తే తెలంగాణ) : నీ సవాల్ నేను స్వీకరిస్తున్న.. రైతులకు రుణమాఫీ, ఆరు గ్యారెంటీలు, 13హామీలను ఆగస్టు 15లోగా అమలు చెయ్యకుంటే సీఎం పదవికి రాజీనామా చేస్తవా? నువ్వు అమలు చేస్తే నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్త.. ఉప ఎన్నికల్లో కూడా పోటీ చెయ్య. డొంక తిరుగుడు వద్దు.. దమ్ముంటే శుక్రవారం ఉదయం 10గంటలకు గన్‌పార్కులో అమరుల స్తూపం కాడికి రా.. అమరవీరుల సాక్షిగా ఇద్దరం ప్రమాణం చేద్దాం' అని సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు సవాల్ విసిరారు. బుధవారం సంగారెడ్డి జిల్లాలో జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ నామినేషన్ కార్యక్రమం, ఖమ్మంలో నిర్వహించిన పార్లమెంట్ నియోజకవర్గ విస్తృతస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న హరీశ్, ఆయాచోట్ల మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి › 7వ పేజీలో

## ఓటమి భయం..రేవంత్‌కు కలవరం!

› 7

## రాజీనామా పత్రం జేబులో పెట్టుకో

- **పంద్రాగస్టులోపు రుణమాఫీ అమలు చేస్తా**
- **రేవంత్ ప్రకటన.. ఇతర హామీల ఊసులేదు**
- **అమలుచేయకుంటే ఏంటన్నదానిపై మౌనం!**
- **కాళేశ్వరం వద్దకు రావాలని కేసీఆర్‌కు సవాల్**
- **నిపుణుల ముందు ప్రాజెక్టుపై చర్చిద్దామని పిలుపు**



వరంగల్, ఏప్రిల్ 24(నమస్తే తెలంగాణ ప్రతినిధి): రైతు రుణమాఫీ, ఇతర హామీల అంశంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విసిరిన సవాలుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సగమే స్పందించారు. తనకు హరీశ్‌రావు విసిరిన సవాల్‌ను పూర్తిగా స్వీకరిస్తున్నట్టు ప్రకటించే సాహసం చేయలేకపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15 లోగా హామీలు అమలు చేస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, ఉప ఎన్నికల్లోనూ పోటీ చేయబోనని, హామీలు అమలు చేయకపోతే సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేయడానికి సిద్ధమా? అని › 7వ పేజీలో

## కరెంటు కోతలు లేనే లేవు

బీఆర్ఎస్ హయాంలో విద్యుత్తు ఉత్పత్తి పెరగలేదు: ఉత్తమ్‌కుమార్

బీఆర్ఎస్‌కు రెండు సీట్లు వస్తే రాజీనామా చేస్తా: కోమటిరెడ్డి



హైదరాబాద్, ఏప్రిల్ 24 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో విద్యుత్తు కోతలు లేవని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టంచేశారు. బుధవారం ఆయన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్‌కు ఉన్న 39 మంది ఎమ్మెల్యేల్లో 25 మంది కాంగ్రెస్‌లోకి వస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో విద్యుదుత్పత్తిని 7 వేల మెగావాట్ల › 5వ పేజీలో



## తొలి దశలో కమలానికి ఎదురు దెబ్బ!

- **మొదటి విడతలో 109 సీట్లకు పోలింగ్**
- **బీజేపీకి ప్రతికూలంగా సాగిన ఓటింగ్**
- **ఎదురుగాలి వీచిందన్న కమలనాథులు**
- **అందుకే మారిన ప్రధాని మోదీ మాటలు**
- **మత కోణపు ప్రసంగాలు మరింత తీవ్రం**
- **భావోద్వేగాలను రెచ్చగొట్టే ప్రయత్నం**

'ఈసారి 400కు పైగా సీట్లు సాధించి హ్యాట్రిక్ విజయాన్ని సాధించబోతున్నాం' అంటూ మొన్నటివరకూ ధీమాగా చెప్పిన ప్రధాని నరేంద్రమోదీ ప్రచారంలో రూటు మార్చారు. 'వికసిత్ భారత్' ఆవిష్కరిస్తామంటూ నిన్నటివరకూ ఊదరగొట్టిన ఆయన.. ఇప్పుడు ప్రచార సభల్లో ఆ నినాదాన్నే ప్రస్తావించట్లేదు. ఏప్రిల్ 19న దేశవ్యాప్తంగా 102 నియోజకవర్గాల్లో జరిగిన తొలి దఫా ఓటింగ్ అనంతరం ఆయన ప్రసంగాల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తున్నట్టు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొన్నటివరకూ.. ఇదిచేశాం, అదిచేశాం అంటూ చెప్పుకోవడం, వివిధ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న విపక్షాల పాలనపై దుమ్మెత్తిపోయడం, అరచేతిలో స్వర్గాన్ని చూపిస్తూ 'వికసిత్ భారత్' అంటూ కొత్త నినాదాన్ని మోసుకొచ్చిన ప్రధాని.. మొదటి దఫా పోలింగ్ కాగానే ఉన్నట్టుండి మతం, విద్వేషం తదితర అంశాలను ముంగటేసుకొన్నట్టు చెప్తున్నారు. తొలిదఫాకు సంబంధించి అంతర్గత సర్వేలు ఇచ్చిన ఫలితాలు బీజేపీకి ఆశాజనకంగా లేకపోవడమే దీనికి కారణంగా విశ్లేషకులు అనుమానిస్తున్నారు. › 10


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

12 Eggs Retail Rate ₹ 50

Ex Farm Live Bird kg 120 | Dressed with Skin kg 206

Retail Live Bird kg 142 | Skin Less kg 234

Conditions Apply

Issued in the interest of consumers




ఫలితాలు విడుదల చేస్తున్న విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రావెంకటేశం తదితరులు

## ఇంటర్ ఫలితాల్లో బాలికలదే హవా

**ఫస్ట్, సెకండియర్‌లో వారిదే పైచేయి**

**ఫస్టియర్‌లో 60.01శాతం, సెకండియర్‌లో 64.19%ఉత్తీర్ణత**

**'ఏ' గ్రేడ్‌లోనే అత్యధికుల పాస్**

**ఫలితాల్లో రంగారెడ్డి, ములుగు టాప్**

**మే 24 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ**

› 8







# మన ఆస్తిలో సగం సర్కారుకు!

- అమెరికా తరహాలో వారసత్వ పన్ను విధింపు!
- పిల్లలకు దక్కేది 45శాతమే.. మిగతాది సర్కారుకు
- కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో సంపద పంపిణీ హామీ
- ఇది న్యాయమేనన్న కాంగ్రెస్ మేధావి పిట్రోడా

**అధికారాన్నిస్తే, దేశమంతటా ఆర్థిక సర్వే చేపడుతాం. ప్రజల ఆస్తుల్ని లెక్కగడతాం. సమన్యాయం పాటిస్తాం.**

**- మొన్నటి ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్**

**అమెరికాలో ఉన్నట్టే దేశంలో వారసత్వ పన్ను ఉండాలి. మరణించిన వారి ఆస్తుల్లో మెజారిటీ వాటాను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పంపిణీ చేయాలి.**

**- తాజాగా కాంగ్రెస్ సీనియర్ నేత శామ్ పిట్రోడా**



**కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, దేశ ప్రజల సొత్తును స్వాధీనం చేసుకొంటుందా? కాంగ్రెస్ సీనియర్ నేత శామ్ పిట్రోడా చేసిన తాజా వ్యాఖ్యలు ఇప్పుడు ఇవే అనుమానాలను కలిగిస్తున్నాయి.**

› 10

అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా 'ఆర్థిక సర్వే' చేసి ప్రజల ఆస్తులను లెక్కగడతామంటూ కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ప్రకటించడం రాజకీయ దుమారాన్ని రేపుతున్న సమయంలో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, గాంధీల కుటుంబానికి అత్యంత సన్నిహితుడు శ్యామ్ పిట్రోడా సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా తరహాలో దేశంలో వారసత్వ పన్ను ఉండాలని, మరణించిన వారి ఆస్తుల్లో మెజారిటీ వాటాను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పంపిణీ చేయాలని కొత్త ప్రతిపాదనను తెరపైకి తీసుకొచ్చారు. పిట్రోడా వ్యాఖ్యలపై ప్రధాని మోదీ మండిపడ్డారు. మరణించిన వారి ఆస్తులను కూడా కాంగ్రెస్ దోచుకోవాలనుకొంటున్నదని ధ్వజమెత్తారు.